


## మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఊరు సుభిక్షం


# సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు

సోమవారం 21ఏప్రిల్ 2025 | పేజీలు : 4


### ముగిసిన పూలే, అంబేద్కర్ యాదిలో
# మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర

- మహిళా అభ్యున్నతికి పాటుపడిన..
- జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలు.
- 33 శాతం రిజర్వేషన్ల అమలుకు వెనకాడుతున్న మోడీ
- దేశంలో మహిళలకు భద్రత కరువు
- దేశ స్వాతంత్రోద్యమం, సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న మనువాదులు
- మహిళలను చైతన్య పర్చేందుకే మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర
- ఇబ్రహీంపట్నం లో ముగిసిన పూలే, అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర
- మహిళలు, దళిత, గిరిజన హక్కులు
- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ నాయకురాలు టి జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20 కేంద్రంలోని మోడీ పాలనలో మహిళలు దళిత, గిరిజనుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం సీనియర్ నాయకురాలు టి జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల పరిరక్షణ కోసం జ్యోతిరావు పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీన ప్రారంభమైన పూలే అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాల్లో పర్యటించి ఇబ్రహీంపట్నంలో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభలో వారు రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతితో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టి జ్యోతి, మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మహిళల హక్కుల కోసం కృషి చేసిన మహనీయులు

వివరాలు 2లో

## ఈదురు గాలులకు కుప్పకూలిన ట్రాన్స్ఫార్మర్



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 20):. యాచారంమండలంలో ఆదివారం సాయంత్రం భారీగా ఈదురు గాలులు వీయడంతో పాటు వర్షం కురిసింది. ఈదురు గాలులకు మండల పరిధిలోని తాడిపర్తి గ్రామపంచాయతీ సమీపంలో గొల్లగూడెంలో రైతు పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ విరిగి పడింది. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కొత్తవిద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేయాలని కోరారు. లేనియెడల రైతుల ఆరుగాల కష్టం చేసిన వరి పంటలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశువులకు త్రాగునీరు లేకుండా పోతుందని తెలిపారు. వెంటనేవిద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బాగు చేయాలని కోరారు

# జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ.. మాల్

- హర్ష వ్యక్తం చేసిన ఎంపీడీవో నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్
- మండల అధికారులకు కృతజ్ఞతలు సెక్రటరీ రాజు
- తెలంగాణకు ఆదర్శం యాచారం మండలం
- 1 కోటి రూపాయలు పారితోషికం



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 20):. జాతీయ స్థాయిలో రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికయింది. ఆత్మ నిర్భార్ విభాగంలో ఎంపిక చేసినట్లు యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోటి రూపాయలు నగదు పారితోషికం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దేశంలో గ్రామ పంచాయతీలకు పనితీరుపట్టి వివిధ కేటగిరీలో ఎంపిక చేసి ఉత్తమ గ్రామపంచాయతీలుగా ప్రకటిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాచారం మండలంలో మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు, అందుకోవడం ఆయన హర్ష వ్యక్తం చేశారు. మండల అధికారులను గ్రామపంచాయతీ సెక్రటరీ రాజును, పారిశు ద్ధ్య కార్మికులను ఆయన అభినందించారు. మాజీ సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు అందుకోవడం అధికారులకు, పారిశుద్ధ కార్మికులకు అభినందనలు తెలిపారు.

మిగతా 2లో

# యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి

- ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలి
- పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుంది
- కుర్మిద్ధ ఎంబి కర్మెల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్
- కుర్మిద్ధలో నిరాడంబరంగా ఈస్టర్ వేడుకలు





యాచారం సూర్య, న్యూస్ ,(ఏప్రిల్ 20) : ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని పాస్టర్ కె.దినాకర్ అన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబి కర్మెల్ ప్రార్ధన మందిరంలో ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక సంఘ పాస్టర్ కె.దినాకర్ ఆధ్వర్యంలో ప్రార్ధనలతో, సంకీర్తనలతో చర్చ్ మారుమోగింది. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామునే సిలువ గుట్టకు వెళ్లి పాటలు, ప్రార్ధనలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. అనంతరం సంఘ దేవాలయంలో సంఘస్థులు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ... మానవాళి పాపుముల నిమిత్తం మరణించిన మూడవ రోజున మృత్యుంజయుడై లేచిన రోజునే ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసి మూడవ రోజైన ఆదివారం పునరుత్థానుడై సజీవుడుగా మృత్యువును గెలిచి తిరిగి లేచాడని చెప్పారు. ఏసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందున వలన మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడన్నారు. ప్రేమ, సహనం శాంతిని పంచిన కరుణామయుడు ఏసుప్రభువు అని, ఆయన ప్రేమా స్వరూపుడని తెలిపారు. సమస్త మానవాళికి ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడని కొనియాడారు. సర్వమానవాలి మనుగడ కోసం ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని ఏసుక్రీస్తు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ నమ్ముకొని యేసును ఆరాధించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడుస్తూ ఇతరుల పట్ల క్షమాగుణం, పరోపకారం, ప్రేమ, దయ కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు పునరుత్థానమే లోకానికి మహా గొప్ప దినం అన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు. పాపక్షమాపణ కోసమే ఏసుక్రీస్తు సిలువ మరణం పొందారని కొనియాడారు. సమాజంలో శాంతిని సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోధనలు మానవులంధరూ అనుసరించదగినవన్నారు. ఏసుక్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించచాడని, ఆలాంటి త్యాగ మూర్తిని స్మరించుకోవడం శ్రేయస్సుకరం అన్నారు. ప్రతి రోజు బైబిల్ చదవడం ద్వారా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుందన్నారు. అనంతరం ప్రతి ఒక్కరికీ ఈస్టర్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ ఈస్టర్ వేడుకల్లో సంఘస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అపార నష్టం

**లినాలుగు ఎకరాల బొప్పాయి తోట నష్టపోయి ఆవేదనతో రైతుల ఆక్రందన.**





చింతపల్లి, సూర్యటుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20
ఆరుగాలం కష్టపడి గత రెండు సంవత్సరాల నుండి ల్లక్షలాది రూపాయలు వెచ్చించి బొప్పాయి

తోటను పెంచిన చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామానికి చెందిన గొట్టే పర్వతాలు యాదవ్ 4 ఎకరాల బొప్పాయి తోట సాగు చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం గాలి, వాన అకాల వర్షానికి బొప్పాయి తోట పూర్తిగా ధ్వంసమై సుమారు15 లక్షల వరకు పంట నష్టం వాటిల్లింది. వ్యవసాయ శాఖ అధికారులు అకాల వర్షానికి గురైన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే గుర్తించి తగిన నష్టపరిహారం రైతులకు అందజేయాలని పంటలు నష్టమైన రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారులకు, తాహాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలో వీరితోపాటు మరికొంతమంది రైతులు పంట నష్టానికి గురైనట్లు వ్యవసాయ శాఖ అధికారులకు నష్టపోయిన రైతులు వినతి పత్రాలు అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 20) : కేశంపేట్ మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన కందెన జంగమ్మ అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ గౌడ్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించారు.

ఆదివారం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మీనారాయణ గౌడ్ పంపించిన ఐదువేల ఆర్థిక సహాయంతో పాటు మరో 6వేల రూపాయలను జత చేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాల్ రాజ్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ పంది రామిరెడ్డి,మాజీ ఎంపీటీసీ యాదయ్య, గోష్క నరసింహ,లాలమోని శ్రీరాములు,గోష్క ఆంజనేయులు,నాగిళ్ల బాలయ్య,కుమ్మరి యాదయ్య, చాపల జంగయ్య,లాలమోని శ్రీను,నాగిళ్ల బాలస్వామి,దాసరి నరసింహ,పోగుల మల్లేష్,దాసరి రవి,బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొనే కార్యక్రమాలు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 20): షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ 21తేది పాల్గొనే కార్యక్రమాల వివరాలు ఉదయం 9:00 కొత్తూరు పట్టణంలో 75.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రంథాలయం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
10:30 కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే శాఖా గ్రంథాలయం భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20మంచాల మండలం ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994 – 1995 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సంమ్మేళనం సిరి నేచర్ వ్యాలిలో ఆదివారం జరిగింది అపూర్వ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బత్తుల శ్రీనివాస్ గౌడ్ సార్ . మండల మాజీ విద్యాధికారి, రంగారావు సార్, నర్సింగ్ రావు సార్, యాధయ్య సార్, రవి కుమార్ సార్, సిద్ధికి వారితో పాటు.... ఆరుట్ల పూర్వ విద్యర్థులు ఎండి . సలాం,వి.తిరుమల్‌రెడ్డి, ఎం . కరుణాకర్ రెడ్డి,సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్. రజీని కాంత్, ఆనంద్, రవి,వరలక్ష్మి, వనజ, శైలజ,శోబ, సుజాత, మమత , శ్రీ లత దాదాపు 50 మంది పూర్వ విద్యార్థుల అపూర్వ సంమ్మేళనం జరిగింది . ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో....ఆణి ముత్యాలు తయారయ్యారని కొనియాడారు

# ముగిసిన పూలే, అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర

జ్యోతిరావు పూలే, అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్త్రీ హక్కుల కోసం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెడుతున్న సందర్భంగా నాటి పాలకులు అడ్డుకుంటే తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది మహిళా వీరమణులు పోరాడి సధించుకున్న మహిళా హక్కులను నేడు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు దేశం కృష్ణ పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. మోడీ నాయకత్వంలోని బీజేపీ పాలనలో భారత రాజ్యాంగం, మహిళల హక్కులను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందన్నారు. భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మాన్ని అమలు చేసేందుకు కుట్ర పందుతోందన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. మహిళల నిష్పత్తి తగ్గుతుందని చెప్పారు. కుల దురంకార హత్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. సమాన పనికి సమాన వేతనం అందడం లేదన్నారు. మహిళలకు ఉపాధి కరువైందని తెలిపారు. బేటి బచావో.. బేటి పడావో అని మోడీ అంటున్నాడు.. తప్ప మహిళలప జరుగుతున్న దాడులు, హింసలు, అత్యాచారాలు, కుల దురహంకార హత్యల గురించి నోరు మెదపడం లేదని విమర్శించారు. కతువా, హత్రాస్, ఉన్నావో, మణిపూర్ ఘటనలో బీజేపీ మంత్రులు నిందితుల పక్షాన ఉండి వారిపై కేసులు పెట్టొద్దు అంటూ ప్రదర్శనలు చేసిన ఘనత కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. బిల్కిస్ భానోపై అత్యాచారం, ఆమె కుటుంబీకుల హత్య కేసులో నేరం నిర్ధారణకు జరిగి జీవిత ఖైదీ అనుభవిస్తున్న 11 మందిని విడుదల చేయించడమే కాకుండా శాలువాలతో సత్కరించారని విమర్శించారు. మహిళా మలయోధుల పైన లైంగిక వేధింపులు జరిగినప్పుడు నిందితులపై కేసు నమోదు




చేయడానికి మోడీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే బాధితులకు పక్షాన నిలవకుండా హంతకుల పక్షాన మోడీ ప్రభుత్వం నిలుస్తోందని విమర్శించారు. మహిళల్లో మూఢనమ్మకాలను పెంచేందుకు కొత్త కొత్త రూపాల్లో తన విధానాలను అమలు చేయాలని చూస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్న కాపాడుతామని ప్రజాస్వామ్యాన్ని పునర్జిస్తోందని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మాట తప్పిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో అధికారం కొచ్చి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ కార్మికుల, విద్యార్థులు, యువకులు, మహిళలు చేస్తున్న పోరాటాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తుందని విమర్శించారు. మునిసిపల్, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు, మహిళల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ఐద్వా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. మహిళా హక్కుల పరిరక్షణ దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కోసం ఉద్యమాలు చేపడతామని చెప్పారు. బాలికలు, మహిళ్పై జరుగుతున్న హింసను, లైంగిక వేధింపులను అరికట్టి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో, కాలేజీల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాలన్నారు. ఓటీటీ, వెబ్సైట్ సీరియల్ ల వల్ల పిల్లలపై ప్రభావం పడుతోందని, దీన్ని బ్యాన్ చేయాలని కోరారు. పోర్న్ వెబ్సైట్లో చైనా, మలేషియా, సింగపూర్లలో నిషేధించారని భారత దేశంలో కూడా నిషేధించాలని సూచించారు. గంజాయి, మద్యం, బెల్ట్ షాపులో మాదకద్రవ్యాలు విక్రయాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి కోరారు. కులాంతర వివాహాల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అనుసరిస్తున్న అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలోకం చైతన్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బృందం నాయకులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం అధ్యక్షులు అరుణ జ్యోతి, సహాయ కార్యదర్శులు ఆశాలత, సరళ, కోశాధికారి భారతి, రాష్ట్ర నాయకులు నాగలక్ష్మి, శశికళ, సాయిలీల, వినోద,గీత,వరలక్ష్మి, అనురాధ, జిల్లా కార్యదర్శి సుమలత, జిల్లా నాయకులు కవిత, అరుణ, ఇందిరా,మున్నీ, ఉమ, షఫీ ఉన్నిసా బేగం, మమత, స్వప్న, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ.. మాల్

కష్టం ఫలించింది-మండల అధికారులకు కృతజ్ఞతలు

-గ్రామ సెక్రెటరీ రాజు

-పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు

తెలంగాణ రాష్ట్రంలో యాచారం మండలంలోని మాల్ గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు రావడం ఆనందంగా ఉందని గ్రామ సెక్రెటరీ రాజు విలేకరులతో మాట్లాడారు. యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, ఎన్ ఆర్ జి ఎస్ అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని యాచారం మండలం, ఆదర్శ నిలిచిందని ఆనంద వ్యక్తం చేశారు. మాల్ గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్.. చెత్త వ్యర్థాలను లేకుండా చేసి, అవసరంలేని వస్తువులను ఆరుబయట డంపింగ్ చేయడం, నర్సరీలు,.. వందలాది మొక్కలు పెరుగుదలకు ఉత్పత్తి, తోటల పెంపకం, వ్యవసాయ రైతులకు బావి బోర్డు దగ్గర చెట్లు నాటడం జరిగింది.

లిశాంటేజర్.. బ్యాక్టీరియా వైరస్ రాకుండా దోమలు, ఈగలు, శాంటేజర్ తో శుభ్రం చేయడం, పారిశుద్ధ్యం... గ్రామపంచాయతీలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం, మురుగు నీటిని తొలగించడం వివిధ రకాల బాధ్యతలు తీసుకొని మాల్ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవడం గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 18 భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని బిజెపి జిల్లా నాయకులు గోపిడి అనిల్ రెడ్డిఅన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో పాదచారుల కోసం వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లాలనిసూచించారు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు రాష్ట్రాల్లో చేపడుతున్న అభివృద్ధి పథకాలు నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు. మును ముందు రాబోవు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ను ఎంపిటిసిల స్థానాలకు పోటీ పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. తెలంగాణలో రాబోయేది భారతీయ జనతా పార్టీ అని వారు వ్యాఖ్యానించారు. ప్రతి సంవత్సరం సేవా దృక్పథంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నా రు. బాటసారిలు చలివేంద్రాన్ని సద్వినియో గపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కనిగిరి గోవర్ధన్, సందుపట్ల రాజేష్ సాగర్, కొట్టే పర్వతాలు, పల్లపు శ్రీను,సందుపట్ల లక్ష్మణ్, వినీత్, క్రాంతి రెడ్డి, కుంటల క్రాంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఊరు సుభిక్షం

**- చేగూరులో మైసమ్మ పండుగ వేడుకలకు హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**- మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**



(నందిగామ సూర్య న్యూస్ ఏప్రిల్ 20)
గ్రామాలలో అరిష్టం వాటిల్లకుండా అనాదిగా వస్తున్న ఆధ్యాత్మిక ఆచార సంప్రదాయాలను పాటిస్తూ పీడ నివారణ కోసం చేపడుతున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

నందిగామ మండలం చేగూరు గ్రామంలో నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వాన మేరకు హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్ తో పాటు ఉమ్మడి మండలానికి చెందిన పలువు నాయకులు నియోజకవర్గం నుండి ఇతర నాయకులు పెద్ద ఎత్తున మైసమ్మ తల్లి పండుగకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకధాటిగా వచ్చి ఐక్యతతో గ్రామస్థాయిలో గ్రామ దేవతల పండుగలు జరుపుకోవడం శుభసూచకమని ఎమ్మెల్యే కొనియాడారు

. అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మిక చింతనలు గ్రామాల్లో తూచా తప్పకుండా పాటించడం అభినందనీయమని అన్నారు. గ్రామాలకు అరిష్టం వాటిల్లకుండా పూర్వికులు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలాగే కొనసాగుతూ ఉండడం మంచి పరిణామం అన్నారు. గ్రామాల్లో పదేళ్ల తర్వాత ఐక్యత సంతోషాలు కనిపిస్తున్నాయని ఇవి ఎల్లకాలం ఇలాగే కొనసాగాలని ఎమ్మెల్యే శంకర్ ఆశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ్మా యాదవ్, మండలానికి చెందిన ఆయా విభాగాల నాయకులు, కార్యకర్తలు ఇతర మండలాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే శంకర్ వెంట ఉన్నారు.

# అకాల వర్షం తడిసిన వరిధాన్యం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20
చింతపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ఐకేపీ ద్వారా వడ్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఒక్కసారిగా ఆకాల వర్షం రావడంతో ఎటు పాల్పోని రైతులు ఒక్కసారిగ సరి అయిన భద్రత ఏర్పాటు ప్రభుత్వం కలిపించకపోవడంతో వరి ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం ఏ రోజుకు ఆ రోజు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లర్లకు లోడ్ చేయాల్సి ఉండగా తత్చారం చేస్తూ నిర్లక్ష్యంగా ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు కమ్మి వాతావరణం మారడంతో గాలి వానతో కూడిన అకాల వర్షాలు సంభవించాయి. దీంతో ప్రభుత్వం కొనుగోలు చేసే ఐకెపి కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రతిరైతుకు న్యాయం చేకూరుస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులకు సరియైన తార్ పాలు అందించకపోవడంతో తడిసిన ధాన్యంతో పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి అకాల వర్షానికి తడిసిన ధాన్యం రైతులను గుర్తించి తగిన నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# లీప్స్ ఆధ్వర్యంలో భూభారత్ చట్టంపై అవగాహన

**యూట్యూబ్ లో సునీల్ కుమార్**



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 20):. ధరణి సమస్యలు పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతిపై యూట్యూబ్ లో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో యాచారంలో సాయంత్రం 5 గంటలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు సంవత్సరానికి కన్నా ముందు లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో యాచారం భూ పైలట్ ఎంచుకున్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు అసైన్మెంట్ భూములు, ఇనాం భూములు, కోర్టు లింకులు, అనేక భూ సమస్యలను సర్వే నిర్వహించి , కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి, భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నమే, ధరణి తీసివేసి, భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కరించేందుకు యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేస్తున్నాం. రైతులు, ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రతి ఒక్కరు దైవచింత చేస్తూ నడుస్తూ సన్మార్గంలో నడవాలి

**శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి శర్మ**

కామారెడ్డి ప్రతినిధి( పెద్ద కొడప్ గల్), ఏప్రిల్ 20 ( లి ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలని శ్రీ జ్యోతిరు వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి శర్మ తెలిపారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ అరుణ్ జ్యోతి- ప్రతాపరెడ్డి నిర్వహించిన శివ పంచాక్షరి జప యజ్ఞ సహిత కార్యక్రమంలో పాల్గొన్నారు... అనంతరం శ్రీ సిద్ధాంతి శర్మ మాట్లాడుతూ మనిషి పరిపూర్ణం కావాలంటే దైవచింతన లో ఉంటూ సన్మార్గంలో నడవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ మన దర్మం పట్ల విజ్ఞత కలిగి ఉండాలని తెలిపారు. గురువు పట్ల వినియం కలిగి ఉండాలని, గురువును పూజిస్తే సాక్షాత్తు భగవంతుని పూజించినట్టు అని తెలిపారు. భగవంతుడు ఆర్భాటాలకు మోక్షం ఇవ్వడని, భక్తి, సమయం తో పూజిస్తే లభిస్తాడని తెలిపారు. మన ధర్మం చాలా పురాతనమైన సనాతనమైందని కావున ధర్మం గురించి తెలుసుకొని మానవ మనుగడ సాగించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆడపిల్లలు సాంప్రదాయంగా ఉండాలని, బొట్టు గాజులు తప్పకుండా ధరించాలని సూచించారు. భగవంతునికి గురువుగారి సూచనలతో ధ్యానం, కీర్తన, అర్చనాల, ఆచరణ ద్వారా ఈశ్వర అనుగ్రహం పొందవచ్చు అని తెలిపారు. ఈ సమస్త మానవలోకానికి



శ్రీరామచంద్రుడే స్ఫూర్తి అని, ఆదర్శమని తెలిపారు.శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. హాస్పిటల్ లో పేద ప్రజలకు అన్నదానం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ్ - ప్రతాప్ రెడ్డి, గ్రామ పురాయితులు శ్రీపతిరావు పంతులు,మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు సావిత్రి- గంగారం మాజీ సర్పంచ్ మౌనిక- సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ హరిత- తిరుమలరెడ్డి, సిద్ధాంతి గారి శిష్యులు శ్రీరామ్ శ్రీనివాస్, విజయ్ సెట్, సతీష్ సెట్, మండల ప్రజలు, పలు హిందూ సంఘాల సభ్యులు, హిందూ బంధువులు, పాల్గొన్నారు.